# ప్రజాజ్యోతి



ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

## వరంగల్

శుక్రవారం 2-1-2026 | పేజీలు : 5





## రోడ్ భద్రత నియామాలను
# తప్పక పాటించాలి

- జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో
విస్తృత అవగాహన కల్పించండి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

3 లో..

ఈ నెలలో జరిగే జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్ ని గురువారం తన ఛాంబర్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 01 నుండి 31 వరకు అన్ని పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. ప్రతి రోజు ఉదయం ప్రార్థన సమయంలో విద్యార్థులచే రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించాలన్నారు.




## జిల్లాను అగ్రస్థానంలో
# నిలిపేందుకు కృషి చేయాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో అధికారులు ఉద్యోగుల సమక్షంలో నూతన సంవత్సర సంబరాలు

హనుమకొండ జనవరి 01 (ప్రజాజ్యోతి): నూతన సంవత్సరంలో హనుమకొండ జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, టీజీవో, టీఎన్జీవోస్, రెవెన్యూ, ఇతర సంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా అధికారులు, ఉద్యోగులు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పేద విద్యార్థులకు తోడ్పాటు అందించే విధంగా జిల్లా కలెక్టర్ ను అధికారులు, ఉద్యోగులు కలిసి నోట్ బుక్స్, బ్లాంకెట్స్, పెన్నులను అందజేశారు. వివిధ ఉద్యోగ సంఘాలకు సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

మిగతా 5లో...



3 లో..

## పద్మశాలి కులస్థుల ఆత్మీయ
# అభినందన సన్మాన సభ

వర్ధన్నపేట, జనవరి 1 ప్రజా జ్యోతి, వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ బేతి సాంబయ్య, పాలకవర్గానికి పద్మశాలి కులస్థుల ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సన్మాన



# బొకేలు వద్దు.. బ్లాంకెట్లు ఇవ్వండి

- చలి నుంచి పేదలను రక్షించవచ్చు
- మంత్రి సీతక్క పిలుపు
- నూతన సంవత్సరంలో మానవత్వమే గొప్ప కానుక
- పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):సచివాలయంలో సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ ఆధ్వర్యంలో గురువారం సెర్ప్ డైరెక్టర్లు, సిబ్బంది మంత్రి సీతక్కను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మిగతా 3లో...

# నిరుపేద కుటుంబానికి చేయూత




**వరంగల్ సిటీ, జనవరి 01(ప్రజాజ్యోతి):** సనాతన హిందు సేవా సమితి వారి 145 వ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం ఓ నిరుపేద కుటుంబానికి చేయూత అందించారు. చిన్న వయసులోనే భర్త చనిపోయి పిల్లల చదువులు పోషణ భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వరంగల్ నగరంలోని ఎల్ బి నగర్ కు చెందిన కన్నె రమ్య కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, ఉపాధ్యక్షుడు అనుమాండ్ల రాజేందర్, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు బదుగు రాము, గంగిడి ధర్మారెడ్డి, దిడ్డి మోహన్, దీకొండ అమర్నాథ్, పేర్న భరత్, ఆవునూరి రాజు, ముప్పారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ సిటీ, జనవరి 01(ప్రజాజ్యోతి):** నగరంలోని బట్టల బజార్ శ్రీ బాలానగర్ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మహేష్ బాబు ఫ్యాన్స్ యువసేన, ఫ్రెండ్స్ యూనిట్, శబరిమల అయ్యప్ప సేవా సమాజం, వాసవి క్లబ్ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ పోతన వారి ఆధ్వర్యంలో 2026 నూతన ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ను గురువారం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పనా నవీన్ ముఖ్య అతిథిగా హాజరై గారి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం వంశపారంపర ధర్మకర్త పరాశర%శీ% శ్రీనివాసచార్యులు, గందే గోవిందరాజులు, గందే నవీన్, రవ్వ క ృష?మూర్తి, రాజా మల్లన్న, శ్రీకాంత్, కోకా చలపతిరావు, రవి, అక్కినపల్లి శ్రీనివాసులు, కిరణ్, ప్రశాంత్, రాము, పద్మ, వసుంధర, ఉష, శోభా రాణి, కవిత, లక్ష్మి, మరియు 28వ డివిజన్ ప్రజలు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో గాంధీనగర్ సర్పంచ్ దంపతుల పూజలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 01:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం గాంధీనగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, సుజాత దంపతులు స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. గణపతి నందీశ్వ రుడు గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు సర్పంచ్ దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



# గణేష్ నగర్ గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ సిటీ, జనవరి 01(ప్రజాజ్యోతి):** నగరంలోని శంభునిపేట పరిధి గణేష్ నగర్ కాలనీ గౌడ సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ని గురువారం ఆవిష్కరణ చేశారు. సంఘం అధ్యక్షులు ఊటుకూరి అశోక్ గౌడ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా గోపా అధ్యక్షులు బైరి లక్ష్మి నారాయణగౌడ్, ప్రత్యేక ఆహ్వానితులుగా మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, 41డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ లు హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి బైరి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గౌడ కులస్తులు పార్టీ జెండాలను, ఎజెండా లను పక్కన పెట్టి గౌడ సభ్యులను ఎన్నుకొని సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో రాజ్యాధికారం సాధించే దిశగా తమ సత్తా చాటాలన్నారు. సంఘ సభ్యుల ఆర్థిక సమస్యల సాధనకు పరపతి సంఘం దోహద పడుతుందన్నారు. గౌడ సంఘం కార్యవర్గ సభ్యులందరు ఐక్యంగా ఉండి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. గౌడ సంఘం అధ్యక్షులు ఊటుకూరి అశోక్ మాట్లాడుతూ గౌడ కులస్తులు తమ పిల్లలను బాగా చదివించాలని తద్వారా సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చునని అన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు మదూరి సోమన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి కె లక్ష్మి నారాయణ గౌడ్, కోశాధికారి ఎన్ విజయ్ కుమార్ గౌడ్, గణేష్ నగర్ అభివృద్ధి కమిటీ సంక్షేమ సంఘం కార్యదర్శి కోటగిరి వీరన్న గౌడ్, ఉపాధ్యక్షులు కన్న సాంబయ్య గౌడ్, కొయ్యేడి రవి గౌడ్, కార్యదర్శి ఉమ్మగాని గణేష్ గౌడ్ ముఖ్య సలహాదారులు వేముల సదాశివయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్



**వరంగల్ సిటీ, జనవరి 01(ప్రజాజ్యోతి):** నూతన ఆంగ్ల సంవత్సరాన్ని (2026) పురస్కరించుకొని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నగర మేయర్ గుండు సుధారాణి నీ గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన మేయర్ మాట్లాడుతూ ఈ నూతన సం.లో నగరం మరింత పురోభివృద్ధి లో దూసుకువెళుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉపాధ్యాయుల హక్కులకై పోరాడే సంస్థ టిపిటిఎఫ

**- డీఈఓ రంగయ్య నాయుడు**




**వరంగల్ సిటీ, జనవరి 01 (ప్రజాజ్యోతి):** బాధ్యతగా పనిచేస్తూ ఉపాధ్యాయుల హక్కులకై పోరాడే సంస్థ టీపిటిఎఫ్ అని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు అన్నారు. 2026 నూతన సంవత్సరం సందర్భంగా టిపిటిఎఫ్ ముద్రించిన వాల్ క్యాలెండర్ ను గురువారం డీఈఓ ఆవిష్కరించారు. ఉపాధ్యాయులుగా పాఠశాలల్లో బాధ్యతగా పనిచేస్తూనే తమ హక్కుల కోసం పోరాడుతున్న సంస్థ టిపిటిఎఫ్ అని టిపిటిఎఫ్ కు 8 దశాబ్దాల చరిత్ర ఉందని, నేడు ఉపాధ్యాయులు అనుభవిస్తున్న సౌకర్యాలు సంఘాలు పోరాటం చేయడం ద్వారానే సాధించుకున్నామని ఆయన అన్నారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నదని ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డీఏలు పీఆర్సి వెంటనే ప్రకటించాలని లేనిచో పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరాస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు జె స్వామి, జిల్లా కార్యదర్శి సురేష్ బాబు, బైరి స్వామి పూర్వ జిల్లా అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెల్లంకొండ రమేష్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్, మండల బాధ్యులు దోరం రమేష్, బి సురేష్, ఏం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జిల్లా ఛైర్మెన్ గా బౌతు రమేష్ నియామకం



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, జనవరి 1.** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఛైర్మెన్ గా జిల్లా కేంద్రానికి చెందిన బౌతు రమేష్ నియమితులయ్యారు. ఈమేరకు టీపీసీసి సభ్యులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ రాష్ట్ర వైస్ ఛైర్మెన్ దబ్బెట రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు గురువారం రమేష్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బౌతు రమేష్ మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మెన్ నాగరిగారి ప్రీతం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ రాష్ట్ర వైస్ ఛైర్మెన్ దబ్బెట రమేష్, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, డీసీసీ అధ్యక్షులు బట్టు కరా?కర్, పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ లకు ఈ సందర్భంగా రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రస్తుతం రమేష్ ఎస్సీ సెల్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఛైర్మెన్ గా రమేష్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పరకాల ఎమ్మెల్యే రేవూరిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సంగెం,జనవరి01(ప్రజాజ్యోతి):** పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని గురువారం రోజున సంగెం మండల కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు రేవూరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల సమన్వయ సభ్యులు నాయకులు,ప్రజా ప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు కందగట్ల నరహరి,గుమ్మడి వారిబాబు,వీరవమ్మగోవి నింగ్,మునుగుంట్ల కోటేశ్వర్,గుంటూరుపల్లి ఉపసర్పంచ్ నరేష్,వెంకటయ్య,నల్లబెల్లి



మాజీ సర్పంచ్ కొట్టం సంపత్,పాశం రాజ్ కుమార్,మీట్టుపల్లి ప్రవీణ్,రాంబాబు,తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలి కులస్థుల ఆత్మీయ అభినందన సన్మాన సభ

**వర్ధన్నపేట, జనవరి 1 ప్రజా జ్యోతి,** వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ బేతి సాంబయ్య, పాలకవర్గానికి పద్మశాలి కులస్థుల ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సన్మాన సభ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ పూర్వ అధ్యక్షులు, కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి, చెన్నారం గ్రామ సర్పంచ్ సిందం లలిత లక్ష్మీనారాయణకు, అలాగే గ్రామ ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ బేతి సాంబయ్య, ఉపసర్పంచ్ బొచ్చు జ్యోతి యాదగిరి, చెన్నారం గ్రామ సర్పంచ్ లలిత లక్ష్మీనారాయణతో పాటు వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పద్మశాలి సంఘం



ఆధ్వర్యంలో ప్రచురించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పద్మశాలి సంఘం నాయకులతో కలిసి ఈగ మల్లేశం ఆవిష్కరించారు.ఈ సన్మాన సభలో గ్రామ కార్యదర్శి రామారావు, వందేమాతరం రవీందర్, ఇల్లంద గ్రామ పద్మశాలి సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు**

**ఖానాపూర్/జనవరి 1(ప్రజా జ్యోతి):** – ఖానాపురం మండల కేంద్రంలో నూతన సంవత్సరం – 2026 కు స్వాగతం పలుకుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, %దీ=ా% పార్టీ నాయకులు కేక్ కట్ చేసి మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, ఐష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాలని, పాడి పంటలు సుభిక్షంగా నిలువాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పు రాజు,మాజీ సర్పంచ్ తక్కలపల్లి రమేష్,మాజీ ఎంపీటీసీలు బోడ



పూలు నాయక్, మర్రి రామస్వామి కోతుల నివారణ కమిటీ అధ్యక్షుడు డెంకల వెంకటేశ్వర్లు, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ భద్రత నియామాలను తప్పక పాటించాలి

**జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో విస్తృత అవగాహన కల్పించండి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

ఈ నెలలో జరిగే జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్ ని గురువారం తన ఛాంబర్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 01 నుండి 31 వరకు అన్ని పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. ప్రతి రోజు ఉదయం ప్రార్థన సమయంలో విద్యార్థులచే రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించాలన్నారు. ఎం.ఈ.ఓ, లు, సి.హెచ్.ఎం లు, సి.ఆర్.పి లు వారి పాఠశాల సందర్శనలో ఈ ప్రత్యేక కార్యక్రమాలను




పరిశీలించాలన్నారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమాలడిజిటల్ డాక్యుమెంటేషన్ ను రూపొందించి వాట్సాప్ ద్వారా జిల్లా కార్యాలయానికి పంపాలన్నారు. రోడ్ ప్రమాదాలను నివారించెందుకు నిబంధనల విషయంలో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ చేసుకునేవారికి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన ప్రతివారికి రోడ్డు భద్రత నిబంధనలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చెక్ అందజేత



**టేకుమట్ల జనవరి 01 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి లో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందినవారు చెక్క స్వరూప(65)వారి కుటుంబానికి గ్రామస్తులు అందరు కలిసి మన గ్రామము అనే గ్రూపు ద్వారా 29,800రూపాయలను జమ చేసి కేవీపీ ద్వారా పోస్ట్ ఆఫీస్ లో డిపాజిట్ చేసి ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బొకేలు వద్దు బ్లాంకెట్లు ఇవ్వండి

**- చలి నుంచి పేదలను రక్షించవచ్చు - మంత్రి సీతక్క పిలుపు**

**- నూతన సంవత్సరంలో మానవత్వమే గొప్ప కానుక**

**- పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**సచివాలయంలో సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ ఆధ్వర్యంలో గురువారం సెర్ప్ డైరెక్టర్లు, సిబ్బంది మంత్రి సీతక్కను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా పూల బొకే కాకుండా తెలంగాణ నేతన్నలు తయారు చేసిన



దుప్పటిని మంత్రి సీతక్కకు దివ్య దేవరాజన్ ప్రజెంట్ చేశారు. సెర్ప్ డైరెక్టర్లు, సిబ్బందిని మంత్రి సీతక్క అభినందించారు. అనంతరం ఆమె తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ,ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.సెర్ప్ డిపార్ట్‌మెంట్ ద్వారా పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని తెలిపారు.నూతన సంవత్సరాన్ని ఆరాటాలతో కాకుండా మానవత్వంతో ప్రారంభించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం నుంచి బొకేలు కాకుండా శాలువలు, దుప్పట్లు ఇవ్వాలని సూచించారు. అలా అందే దుప్పట్లు పేద విద్యార్థులు, చలితో వణికే పిల్లలకు ఉపయోగపడతాయని చెప్పారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రికి తెలియజేయగా ఆయన కూడా ఎంతో సంతోషం వ్యక్తం చేశారని వెల్లడించారు.చలికాలంలో నిరాశ్రయులు, వృద్ధులు, కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తుచేస్తూ, బొకేలు క్షణాల్లో వాడుక లేకుండా పోతే ఒక దుప్పటి మాత్రం పేదవాడికి రక్షణగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. “బొకేలు వద్దు%ొా% బ్లాంకెట్లు ఇవ్వండి” అంటూ ఆమె పిలుపునిచ్చారు.నూతన సంవత్సరంలో మానవత్వమే గొప్ప కానుక అని స్పష్టం చేశారు. సెక్రటేరియట్ ముందు శాలువలు, దుప్పట్లు సులభంగా లభించేలా టెస్కో ద్వారా ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. పేదల చిరునవ్వే నిజమైన నూతన సంవత్సర శుభాకాంక్ష అని, చిన్న సహాయం కూడా పెద్ద మార్పుకు దారి తీస్తుందని ఆమె అన్నారు.

## ట్రాన్స్‌జెండర్స్‌కు ఉపాధి పునరావాస పథకం

**జిల్లా సంక్షేమ అధికారి కే. కోదండరాములు**

**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 01 (ప్రజాజ్యోతి) :** ట్రాన్స్ జెండర్స్‌కు ఆర్థిక పునరావాస పథకం కింద తెలంగాణ ప్రభుత్వం మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయము, జనగామ జిల్లా ఆధ్వర్యంలో అర్హత గల ట్రాన్స్ జెండర్స్ నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కే. కోదండరాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్‌కు ఆర్థిక పునరావాస పథకం కింద ఒక్కొక్కరికి రూ.75,000/- చొప్పున మొత్తం 3 యూనిట్లకు రూ.2,25,000/- 100 శాతం సబ్సిడీతో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అర్హులైన ట్రాన్స్‌జెండర్స్ జనవరి 10 లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, రూమ్ నెంబర్ జి6, కలెక్టరేట్ కాంప్లెక్స్ నందు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కే. కోదండరాములు ఒక ప్రకటనలో తెలిపారు.

# మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**తెలియజేసిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్**



**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,జనవరి 1.** ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ, వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సరం 2026 శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.నూతన సంవత్సరం అందరి జీవితాల్లో మంచి ఆరోగ్యం,సుఖసంతోషాలు, వ ృత్తిపరమైన విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర ప్రశంసనీయం.రాబోయే సంవత్సరంలో కూడా పోలీస్ విభాగానికి మీడియా నుంచి ఇదే విధమైన సహకారం కొనసాగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# సర్పంచ్ బానోత్ మహేందర్ ను అభినందించిన డిసిసి అధ్యక్షురాలు

**దేవరుప్పుల జనవరి 1,(ప్రజాజ్యోతి):** దేవరుప్పుల మండలం నల్లకుంట తండ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన బానోతు మహేందర్ జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి ని గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. డిసిసి అధ్యక్షురాలు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, వార్డు సభ్యులను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివ ృద్ధి కోసం తోడ్పడాలని సూచించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివ ృద్దే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఉపసర్పంచ్ భానోత్ భాస్కర్, భానోత్ శ్రీనివాస్,



సీనియర్ నాయకులు వెంకన్న, నరేష్, రెడ్యా నాయక్, పాండు క ృష తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహానికి నిప్పంటించిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

**గొప్ప పరిపాలన దక్షుడు ఛత్రపతి శివాజీ-విగ్రహానికి నిప్పంటించిన విషయం ఆందోళన కలిగించింది**

**ఈదులకంటి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు**

**రాయపర్తి జనవరి 1 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బందన పెల్లి గ్రామంలో బుధవారం ఛత్రపతి శివాజీ విగ్రహానికి నిప్పంటించిన వ్యక్తులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. గురువారంపాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని,టి పిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలం,బంధనపల్లి గ్రామంలోఆవిష్కరణకు సిద్ధంగా ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహానికి నిప్పు పెట్టిన, గుర్తు.తెలియని వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరుతూ రాయపర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో డిమాండ్ చేసినరాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూఛత్రపతి శివాజీ గొప్ప పరిపాలన దక్షుడు అని అన్నారు, కుల మతాలకు అతీతంగా ఆయన పరిపాలన కొనసాగించారని గుర్తు చేశారు, ఛత్రపతి శివాజీ విగ్రహానికి నిప్పు పెట్టిన విషయం తమను ఆగ్రహానికి గురి చేసిందని అన్నారు,విగ్రహానికినిప్పంటించిన వ్యక్తులు ఎవరైనా కఠినంగా



శిక్షించాలని అధికారులను కోరుతున్నట్టు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, నరసన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ క ృష్ణారెడ్డి మాజీ టి పి సి సి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్వర్ధన్నపేట ఏఎంసి వైస్ చైర్మన్,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో మాజీ గ్రంథాలయ చైర్మన్ దంపతుల పూజలు

**ఆలయానికి నూనె వితరణ**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 01 :** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి మాజీ గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ సునీత దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి నూనె క్యాన్లను రమేష్ గౌడ్ సునీత దంపతులు అందజేశారు. ఆలయానికి నూనెను అందజేసిన దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపింది.

## గణపురం సీఐ,ఎస్ఐని మర్యాద పూర్వకంగా కలిసిన బుద్దారం సర్పంచ్ శ్రీలత అశోక్



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 01:**గణపురం మండలం బుద్దారం గ్రామ నూతన సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్ దంపతులు గురువారం పోలీస్ స్టేషన్ లో సిఐ కరుణాకర్ రావు ఎస్ఐ అశోక్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం సర్పంచ్ శ్రీలత అశోక్ మాట్లాడుతూ పాలనపరంగా సహాయ సహకారాలు అందించాలని ఇరువురు అధికారులను కోరారు దానికి స్పందించన అధికారులు హామీ ఇచ్చారు. వారికి క ృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోపాల నవీన్ రాజు జన్మదిన వేడుకలు

**- గోవింద్ గోశాలలోని గోమాతలకు ఆహారం అందజేసిన కంచి రాజుకుమార్**

**సంగెం,జనవరి01(ప్రజాజ్యోతి):**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోపాల నవీన్ రాజు పుట్టినరోజు సందర్భంగా నవీన్ రాజ్ వీరభిమాని గీసుగొండ బిసి ప్రజాసంఘం మండల అధ్యక్షుడు కంచి రాజుకుమార్ గురువారం రోజున..గోసేవయే పరమావధిగా గోవింద్ గోశాలలోని గోమాతలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.?"గోమాత ఆశీస్సులతో నవీన్ రాజు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ.. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

## మైలారం గ్రామ రెడ్డి సంఘం

**అధ్యక్షులుగా దూదిపాల కొమురారెడ్డి,**



**శాయంపేట, జనవరి 1 ప్రజా జ్యోతి :** మైలారం గ్రామ రెడ్డి సంఘ అధ్యక్షుడిగా దూదిపాల కొమురరెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రెడ్డి సంఘ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి తెలిపారు. ఉపాధ్యక్షులుగా రాజిరెడ్డి, కార్యదర్శులు గా చల్లా రాజిరెడ్డి, చిన్న సాంబరెడ్డి లను ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు కొమురారెడ్డి మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర రెడ్డి సంఘ నాయకులకు, గ్రామ రెడ్డి కులస్తులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి కుల పెద్దలతో కలిసి పని చేస్తానని, సంఘం అభివ ృద్ధికి పాటుపడతానని తెలిపారు.

# హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎన్.రవి

**కలెక్టర్ ను మర్యాదపూర్వకం గా కలిసిన అదనపు కలెక్టర్**



**హనుమకొండ 01 జనవరి(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా నియామకం అయిన నెమరుగొమ్ముల రవి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ ను కలెక్టర్ కార్యాలయం లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేసి నూతన ఆంగ్ల సం. సందరర్భం గా శుభాకాంక్షలు తెలియజేశారు.హన్మకొండ అదనపు కలెక్టర్ గా నియామకం అయిన రవి ఇంతకుముందు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆర్డీవోగా విధులు నిర్వహించారు,

# జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో అధికారులు ఉద్యోగుల సమక్షంలో నూతన సంవత్సర సంబరాలు**



**హనుమకొండ జనవరి 01 (ప్రజాజ్యోతి):** నూతన సంవత్సరంలో హనుమకొండ జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, టీజీవో, టీఎన్జీవోస్, రెవెన్యూ, ఇతర సంఘాల ఆధ్వర్యంలో నూతన సంవత్సర సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరర్భంగా అధికారులు, ఉద్యోగులు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పేద విద్యార్థులకు తోడ్పాటు అందించే విధంగా జిల్లా కలెక్టర్ ను అధికారులు, ఉద్యోగులు కలిసి నోట్ బుక్స్, బ్లాంకెట్స్, పెన్నులను అందజేశారు. వివిధ ఉద్యోగ సంఘాలకు సంబంధించిన క్యాలెండర్లు, డైరీలను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. నూతన సంవత్సర వేడుకలలో భాగంగా అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగుల సమక్షంలో కేకులను కట్ చేసి కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కలెక్టరేట్లో హనుమకొండకు చెందిన మల్లికాంబ మనోవికాస కేంద్రం చిన్నారుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కేకును కట్ చేసే వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారులు, ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల నేతలు అధిక సంఖ్యలో హాజరు కాగా కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు నిరంతర కృషి చేయాలన్నారు. ఈ వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, డిఆర్ఓ వైవి గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా అధికారులు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, సోమయ్య, వేణుగోపాల్, శ్రీనివాస్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలోని 24 దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకం మంజూరు

**- నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**- తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**



**మంథని, జనవరి 01 (ప్రజాజ్యోతి):** పెద్దపెల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల పరిధిలోని మంథని నియోజకవర్గంలో పలు దేవాలయాలకు ధూప దీప నైవేద్యాలు పథకం మంజూరు అయినట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు క్యాంప్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ధూప దీప నైవేద్యం డిడిఎన్ఎస్ పథకం మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరగా వెంటనే నియోజకవర్గంలోని 24 దేవాలయాలకు గురువారం మంజూరు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మంజూరు చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కు మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపి, మంథని నియోజకవర్గంలో చాలా పురాతన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నయని వాటి అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, ఇంకను చాలా దేవాలయాలు ధూప దీప నైవేద్యం మంజూరు లేక ఉన్నాయని వీటిని కూడా పరిశీలించి మంజూరు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.మంథని నియోజకవర్గ ప్రజలందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆనందంగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆ భగవంతున్నీ కోరుకుంటున్నట్టు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంజూరైన ఆలయాలు వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో మంజూరైన దేవాలయాలుమంథని పట్టణంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం, శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం, మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి శ్రీ భక్త మల్లెపూల హనుమాన్ దేవాలయ, మంథని మండలం లో గుంజపడుగు గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం (శ్రీ రామ స్వామి గోపాల స్వామి దేవాలయం, నాగారం శ్రీ కోదండ రామాలయం, సిరిపురం శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం, బెస్తపల్లి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంచిన్నఓదెల గ్రామం మల్లిపాడు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, ఎక్లాస్ పూర్ లోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, వెంకటాపూర్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, మల్లారం శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయాలు, రామగిరి మండలం లోని పన్నూర్ గ్రామం శ్రీ శివ వీర బ్రహ్మేంద్ర , శ్రీ అభయంజనేయ స్వామి దేవాలయంరత్నాపూర్ శ్రీకోదండ రామాలయం, ముస్త్యాల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం, వకీల్ పల్లి (పన్నూర్) శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం,కమాన్ పూర్ మండలం గుండారం గ్రామం శ్రీ భక్తాంజనేయస్వామిదేవాలయాలకుమంజూరయ్యాయి.

# మహిళను దూషించిన వ్యక్తి

**శాయంపేట జనవరి 1 ప్రజా జ్యోతి :** అసభ్య పదజాలంతో మహిళను దూషించిన ఘటన మండలంలోని పత్తిపాక గ్రామంలో చోటు చేసుకుంది. బాధితురాలు చల్ల విజయలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం గురువారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో పత్తిపాక గ్రామానికి చెందిన గండె రాజయ్య చిన్న కుమారుడు నవీన్ మా ఇంటికి వచ్చి, నీ భర్త లేదానే, మా ఇంటి కాగితాలు ఇవ్వడం లేదు, లంజేదాన అంటూ, నానా బూతులతో దుర్భాషలాడాడు. మీతోని నాకేమీ కాదంటూ, నాకు అందరూ తెలుసంటూ నవీన్ బెదిరింపులకు గురి చేశాడని బాధితురాలు తెలిపింది. న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించినట్టు తెలిపింది. నన్ను బెదిరింపులకు గురిచేసిన నవీన్ పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.

# హన్మకొండ జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు

**తెలిపిన బల్దియా కమిషనర్**



**హనుమకొండ జనవరి 01 (ప్రజాజ్యోతి):** గురువారం నూతన ఆంగ్ల సంవత్సరం 2026 ను పురస్కరించుకొని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లను ఆయా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సర్పంచ్ మహేష్ వార్డు సభ్యులకు శాలువాలతో సన్మానం

**ధర్మారం జనవరి 1(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం కమ్మరిఖాన్ పేట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇరుగురాల మహేష్,వార్డు సభ్యులు పులిపాక శ్రీనివాస్,కదాసి నవీన్ కుమార్,కదాసి ప్రసాద్ లకు మాదిగ కుల సంఘాల పెద్దలు,నాయకులు,యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుల సంఘ పెద్దలు మంచి పరిపాలన చేయాలని మన జాతికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ సందరర్భంగా సర్పంచ్ ఇరుగురాల మహేష్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు చేస్తానన్నారు.మన జాతి బాగు కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కదాసి మల్లేశం,కుల పెద్ద మనిషి పులిపాక రాకేష్,పెద్ద మనుషులు పులిపాక లింగయ్య,అంజయ్య,కదాసి అంజయ్య యూత్ సభ్యులు కదాసి శ్రీకాంత్,అమరేందర్, మనుమండ్ల రాజు,పులిపాక అరవింద్ పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఓటర్ జాబితా విడుదల

**ఈ నెల 4 వరకు అభ్యంతరాల స్వీకరణ**

**మున్సిపల్ కమిషనర్ టి. రమేష్**

**సుల్తానాబాద్ జనవరి 1 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్ జాబితా ముసాయిదాను గురువారం మున్సిపల్ కార్యాలయంలోని నోటీస్ బోర్డులో అధికారికంగా ప్రచురించినట్లు మున్సిపల్ కమిషనర్ టి.రమేష్ తెలిపారు.ఈ సందరర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో పేరు చేర్పు, తొలగింపు, సవరణలు, చిరునామా మార్పులు తదితర అంశాలపై ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు లిఖితపూర్వకంగా స్వీకరిస్తామని తెలిపారు. అందిన అర్జీలను పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా త్వరితగతిన పరిష్కరించే చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.